## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో**
**పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
**Cell: 9247819181**
**8309605189**



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana| సంపుటి:1, సంచిక:69| volume: 1, Issue:69| మంగళవారం 07 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఫార్మా హబ్‌గా హైదరాబాద్




- తెలంగాణలో భారీ కార్యకలాపాలకు ఎలి లిల్లీ సంస్థ కీలక ప్రకటన...
- సుమారు రూ. 9000 కోట్లు భారీ మొత్తాన్ని వెచ్చించనుంది...
- పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు మద్ధతు ఇస్తాం...
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి...

ఫార్మా రంగంలో దిగ్గజ సంస్థ ఎలి లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ కార్యకలాపాల విస్తరణ కోసం 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో సమావేశమైన ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం ఆ మేరకు అంగీకారం తెలియజేసింది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలీ లిల్లీ అండ్ కో ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్స్‌లో టూకర్‌తో పాటు ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రి తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలను విస్తరించడానికి హైదరాబాద్ కేంద్రంగా కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. అందుకోసం ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9000 కోట్లు) భారీ మొత్తాన్ని వెచ్చించనుంది. ముఖ్యమంత్రితో చర్చల అనంతరం ఎలీ లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ ఎత్తున కార్యకలాపాలకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు తెలియజేసింది. కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ ద్వారా సంస్థ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచి విస్తరించాలన్న నిర్ణయంపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంస్థను అభినందించారు. తెలంగాణపై విశ్వాసం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను ధన్యవాదాలు తెలిపారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మా హబ్‌గా ప్రఖ్యాతి గడించిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు.

## భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలి

- ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలి...
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....




సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణపై అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ మేరకు రెవెన్యూ భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలని సూచించారు. గత 30-40 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖ తరఫున వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూముల వివరాలు, వినియోగం, ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన తర్వాత పలు ప్రాజెక్టుల్లో మార్పులు, రద్దులు జరిగిన నేపథ్యంలో వాటి లెక్కలు చూపాలని ఆయన పేర్కొన్నారు. అటవీ శాఖకు రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమి, అలాగే అటవీ శాఖ రెవెన్యూ శాఖకు ఇచ్చిన భూములపై వివరాలను రెండు శాఖలు కలిసి నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1138 ఎకరాల అటవీ భూమి కేటాయింపును వేగవంతం చేయాలని తెలిపారు. కేశవపురం త్రాగునీటి పథకం కోసం గతంలో కేటాయించిన 1030 ఎకరాల భూమి ప్రాజెక్ట్ రద్దు చేశారని గుర్తు చేశారు. ఆ భూమిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు బదిలీ చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి, అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీఎఫ్, మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలపై ఎన్నికల కమిషన్‌కు రఘునందన్ రావు ఫిర్యాదు




హైదరాబాద్: ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయడంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచిపెట్టే దుకాణం పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఢిల్లీ ఎర్రకోట రంగు మార్పు



దేశ రాజధాని ఢిల్లీకి తలమానికంగా నిలిచే చారిత్రక ఎర్రకోట తన సహజ సౌందర్యాన్ని కోల్పోయే ప్రమాదంలో ఉంది. నగరంలోని తీవ్ర వాయు కాలుష్యం కారణంగా 17వ శతాబ్దపు ఈ అద్భుత కట్టడం తన ఎర్రటి రంగును కోల్పోయి నల్లగా మారుతోంది. భారత్-ఇటలీ శాస్త్రవేత్తల బృందం సంయుక్తంగా నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. ఢిల్లీలోని విషపూరిత గాలి ఎర్రకోట రాతి గోడలను రసాయనికంగా దెబ్బతీస్తోందని ఈ పరిశోధన తేల్చి చెప్పింది. వాహనాల పొగ, పరిశ్రమలు, నిర్మాణ రంగం నుంచి వెలువడే ధూళి కణాలు గాలిలో కలిసి కోట గోడలపై పేరుకుపోతున్నాయి. దీనివల్ల 'బ్లాక్ క్రస్ట్' (నల్లటి గట్టి పొరలు) ఏర్పడుతున్నాయి. ఈ పొరలలో జిప్సం, క్వార్ట్జ్‌తో పాటు సీసం, రాగి, జింక్ వంటి ప్రమాదకరమైన భార లోహాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. 2021 నుంచి 2023 వరకు సాగిన ఈ అధ్యయన వివరాలను జూన్ 2025లో 'హెరిటేజ్' అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించారు. ఈ నల్లటి పొరలు కేవలం కట్టడం రంగును మార్చడమే కాకుండా, దాని పటిష్టతను కూడా దెబ్బతీస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను ఇలాగే వదిలేస్తే, గోడలపై ఉన్న సున్నితమైన, అపురూపమైన శిల్పకళ శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రకోటకే కాకుండా ఢిల్లీలోని హుమాయున్ సమాధి వంటి ఇతర చారిత్రక కట్టడాలకు కూడా భవిష్యత్తులో ఇదే ముప్పు పొంచి ఉందని అధ్యయనం స్పష్టం చేసింది. అయితే, ఈ నష్టాన్ని నివారించడానికి కొన్ని పరిష్కార మార్గాలు ఉన్నాయని పరిశోధకులు సూచిస్తున్నారు. ఈ నల్లటి పొరలు ఏర్పడటం ప్రారంభ దశలో ఉన్నప్పుడే వాటిని సురక్షితంగా తొలగించడం ద్వారా రాతికి జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు. ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తరచూ శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టడం, రాళ్లకు రక్షణ పూతలు వేయడం ద్వారా ఈ చారిత్రక సంపదను కాపాడుకోవచ్చు అని అధ్యయనంలో పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల



- నవంబర్ 11 వ తేదీన ఉప ఎన్నికలు...
- 14వ తేదీన కౌంటింగ్, ఫలితాలు విడుదల...
- కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదు...

తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల 11న జూబ్లిహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. వచ్చే నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నెల 13న జూబ్లిహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసి అదే రోజు నుంచి నామినేష్లన్లు స్వీకరిస్తారు. ఈ నెల 21 నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ. ఈ నెల 22న నామినేషన్లను అధికారులు పరిశీలిస్తారు. 24 వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. వచ్చే నెల 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఉప ఎన్నికలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించనున్నామని, అవసరమైన యంత్రాలు ఇప్పటికే పరీక్షించి సిద్ధం చేశామని, పోలింగ్ సాఫీగా జరిగేందుకు అన్ని సాంకేతిక, భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డుతో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ప్యాన్ కార్డు, పెన్షన్ పత్రం వంటి గుర్తింపు పత్రాలతో ఓటు వేయవచ్చని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చిందని అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తమకు ఉన్న క్రిమినల్ నేపథ్య వివరాలను పత్రికలు, టీవీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రకటించడం తప్పనిసరి అని కమిషన్ స్పష్టం చేసింది. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వెంటనే పోస్టర్లు, బ్యానర్లను తొలగిస్తామని, కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదవుతాయని స్పష్టం చేశారు. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరుగుతుందని, నవంబర్ 14న కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు ఉంటుందని అన్నారు. కొత్తగా ఓట్ల నమోదుకు ఇంకా 10 రోజుల సమయం ఉందని వివరించారు.

## సీజేఐపై షూ విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాది



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో ఈరోజు సంచలన ఘటన చోటుచేసుకుంది. భారత ప్రధాన న్యాయమూర్తిపై ఓ న్యాయవాది దాడికి యత్నించాడు. ఓ కేసు విచారణ జరుగుతుండగా సీజేఐ జస్టిస్ గవాయ్ పైకి తన షూ విసిరేందుకు ప్రయత్నించాడు. నిందితుడి ప్రయత్నాన్ని సహచర నాకయవాదులు అడ్డుకున్నారు. అతడిని కోర్టు హాల్ బయటకు లాక్కెళ్లారు. అనంతరం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాక్షాత్తూ అత్యున్నత న్యాయస్థానంలోనే జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. ప్రధాన న్యాయమూర్తి ఓ కేసు విచారిస్తుండగా ఓ న్యాయవాది డయాస్ వద్దకు వెళ్లి తన షూ తీసి జస్టిస్ గవాయ్ పైకి విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది ఆ న్యాయవాదిని అడ్డుకున్నారు. ఇతర న్యాయవాదులతో కలిసి అతడిని బయటకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో సనాతన ధర్మాన్ని సీజేఐ అవమానించాడని సదరు న్యాయవాది నినాదాలు చేశాడు. ఇలాంటి వాటికి తాను భయపడనని పేర్కొన్న సీజేఐ జస్టిస్ గవాయ్... తర్వాత యథావిధిగా విచారణను కొనసాగించారు. సీజేఐపై షూ విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాది. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.

## పదో తరగతి అర్హతతో రైల్వేలో ఉద్యోగాలు

రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్ రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ (ఆర్ఆర్‌సీ).. నార్త్ వెస్టన్ రైల్వే ఎన్‌డబ్ల్యూఆర్ పరిధిలో వర్క్‌షాప్, యూనిట్‌లలో భారీగా యాక్ట్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 2,094 ఖాళీలను భర్తీ చేయనుంది. డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ (అజ్‌మేర్), డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ (బికనీర్), డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ (జైపుర్), డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ (జోధ్‌పుర్), బీటీసీ క్యారేజ్ (అజ్‌మేర్), బీటీసీ లోకో (అజ్‌మేర్), క్యారేజ్ వర్క్స్ షాప్ (బికనీర్), క్యారేజ్ వర్క్స్ షాప్ (జోధ్‌పుర్).. వర్క్‌షాప్‌లు, యూనిట్లలో ఈ ఖాళీలను భర్తీ చేయనుంది. యాక్ట్ అప్రెంటిస్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కుల పదో తరగతిలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి. ఎలక్ట్రికల్, కార్పెంటర్, పెయింటర్, మేసన్, పైప్ ఫిట్టర్, ఫిట్టర్, కార్పెంటర్, డీజిల్ మెకానిక్, వెల్డర్, మెకానికల్, డీజిల్ మెకానికల్, ఎలక్ట్రీషియన్, మెషినిస్ట్ తదితర ట్రేడుల్లుల్లో ఖాళీలు ఉన్నాయి. అభ్యర్థుల వయోపరిమితి నవంబర్ 02, 2025 నాటికి 15 నుంచి 24 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 2, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. మెట్రిక్యులేషన్, ఐటీఐ మార్కులు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఇతర వివరాలు ఈ కింది డైరెక్ట్ లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చు.

## మున్నూరు కాపు సంఘంలో ఏకగ్రీవంగా వేశాల రాజేందర్ అధ్యక్షునిగా ఎన్నిక




**గంభీరావుపేట అక్టోబర్ 6 మనవార్త ప్రతినిధి..** చత్రపతి మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా వేషాల రాజేందర్ ను మున్నూరు కాపు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునితోపాటు, ఉపాధ్యక్షులుగా, చల్లాపురం దేవయ్య, పొన్నాల అంజయ్య, అక్క పెల్లి బాలయ్య, నాయకాపు నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా వేశాల రాజు, జెన్ సెక్రెటరీగా, పొన్నాల సంతు, ఆకుల ప్రశాంత్, కొట్టే బాలరాజు, , సలహాదారులుగా, మునురు కాపు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, కూర సురేష్ మాజీ అధ్యక్షుడు పరుశరాములు వేషాల రమేష్, సత్యనారాయణ, వేషాల రామచంద్రం, చిన్న రామచంద్రం,లను,ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.అధ్యక్షుడు మాట్లాడుతూ, సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావనతో ముందుకెల్లాలి...

**–తొగిట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ...**

**రామాయంపేట అక్టోబర్ 6 ( మన వార్త ప్రతినిధి)** దేవాలయాలు నిర్మించుకోవడం పెద్ద సమస్య కాదని వాటిని పోషించడం రక్షించుకోవడమే మన జీవితానికి ఒక స్వార్ధకత అని రంగంపేట పీఠాధిపతి



శ్రీ మాధవనంద సరస్వతి స్వామీజీ అన్నారు, రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ఆవరణలో నూతనంగా హనుమాన్ దేవాలయం శనేశ్వర దేవాలయం నిర్మాణానికి స్థల పరిశీలన కోసం శ్రీ మాధవనంద సరస్వతి స్వామీజీ రావడం జరిగింది, ఆయన సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు, స్థల పరిశీలన కోసం వచ్చిన ఆయనకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆయన భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రుల పూర్వజన్మ పుణ్యఫలము ఎంతనో ఈశ్వర అనుగ్రహబలం కూడా అంతేనని గురువు అనుగ్రహం పూర్తిగా మనకు ఉంటేనే దైవదర్శనానికి వెళ్తామని ఆయన అన్నారు, దేవాలయాలు జీర్ణవ్యవస్థలో ఉన్నాయంటే కూలిపోవడం కాదని పూజలు నిర్వహించకపోవడం కూడా జీర్ణవ్యవస్థలో ఉన్నట్టని ఆయన తెలిపారు, అణువులో భగవంతుని రూపం ఉంటుందని ప్రతి ఒక్కరూ భక్తి భావన పెంచుకోవాలని దేవాలయం నిర్మించుకోవడం పెద్ద సమస్య కాదని వాటిని పోషించుకుని రక్షించుకోవడమే మన జీవితానికి ఒక స్వార్ధకత అని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కార్యదర్శి అశోక్, కోశాధికారి గంగాధర్, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి,టిపిసిసి రాశా నాయకుడు చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కాముని శంకరయ్య, చంద్రమౌళి, కూర అంజయ్య, చింతల స్వామి,ఆలయ కమిటీ సభ్యులతో పాటు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల అవసరాలు తీర్చడమే మా కర్తవ్యం

**–24వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలిశెట్టి సత్యభామ సుందర్ రాజ్...**
**–కార్పొరేషన్ కమిషనర్ సుజాతకు వినతి పత్రం...**
**–వెంటనే స్పందించిన కమిషనర్ సుజాత...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6(మన వార్త ప్రతినిధి) :**గాజులారం బస్తీ స్మశాన వాటికలో ప్రాంగణము సమాధులు శుభ్రపరచాలని కార్పొరేషన్ కమిషనర్ సుజాతకు వినతి పత్రం అందజేసిన



56వ డివిజన్ 24వ వార్డు మాజీ కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ సుందర్ రాజ్ దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దీపావళికి గాజులరాజం బస్తీ స్మశాన వాటికలో సమాధుల వద్ద చనిపోయిన వారిని తలచుకుంటూ వారికి ఇష్టమైన ఆహారాలను అక్కడే సిద్ధపరచి ఘనంగా పండుగ వాతావరణంలో సమాధుల వద్ద నిర్వహించడం జరుగుతుందని ఈ నేపథ్యంలో సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ సుజాత కి వారి ఛాంబర్ లో వినతిపత్రం అందజేయడం జరిగింది. వెంటనే స్పందించిన కమిషనర్ సుజాత ప్రజల అవసరాలను వెంటనే పరిష్కరిస్తామని వినతి పత్రం అందుకున్న వెంటనే శానిటేషన్ అధికారులను ఆదేశించిన కమిషనర్ సుజాత. వెంటనే స్పందించిన కమిషనర్ సుజాత కు కృతజ్ఞతలు తెలియజేసిన 24వ వార్డు మాజీ కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ సుందర్ రాజ్ దంపతులు.

## శాలి పేట లో దారుణం పాత కక్షలతో పాత నేరస్తుడి దారుణ హత్య




**చిన్న శంకరంపేట అక్టోబర్ 6 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో దారుణం చోటుచేసుకుంది పాత కక్షలతో పాతనేరస్తుడు దారుణ హత్యకు గురైన సంఘటన చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది, సమాచారం అందుకున్న తూప్రాన్ dsp నరేందర్ గౌడ్, రామయంపేట సిఐ వెంకటరాజా గౌడ్, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ లు సంఘటన స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పరిశీలించి శవ పంచనామ నిర్వహించారు, క్లూస్ టీం బృందం మృతిని ఆనవాలను సేకరించారు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు, ఈ సందర్భంగా డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ శాలిపేట గ్రామానికి చెందిన ఉప్పరి యాదగిరి (45) పై పాత కక్షలతో కక్ష సాధింపును మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన ఉప్పరి రాములు ఉప్పరి షాములు, ఉప్పరి ఎల్లం, ముగ్గురు కలిసి యాదగిరి తలపై బండరాయితో కొట్టి దారుణ హత్య చేసే పరారయ్యారు, మృతుడు యాదగిరి పై గతంలో నేరం, రౌడీ షీటర్ కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు, హత్యకు పాల్పడి పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు, హత్యకు గల కారణాలను విచారించి త్వరలోనే వివరాలను వెల్లడిస్తామని డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మక్క పంటకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని డిమాండ్




**కోరుట్ల,అక్టోబర్ 06 మన వార్త ప్రతినిధి** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం మెట్‌పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం వెంటనే మక్క కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న పంటను ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలుకు ?1800కూ కొనడం లేదని, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని. మొదట ?2000లకు కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులు ధర తగ్గిస్తూ వస్తుండటంతో ఇప్పుడు ?1600లకు పడిపోయే ప్రమాదం ఉందన్నారు. వర్షాల కారణంగా పంట తడిచిపోయే పరిస్థితుల్లో రైతులు దిక్కులేక దళారులకు పంటను అమ్మాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర ?2400కి అదనంగా ?400 బోనస్ కలిపి క్వింటాకు ?2800లకు మక్క కొనుగోలు చేయాలి" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని, వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకారం అందించిన వాగ్దానాలను అమల్లోకి తేవాలని కోరారు. ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు ఇస్తున్న తక్కువ ధర కారణంగా ప్రతి ఎకరానికి రైతులు ?1000 వరకు నష్టపోతున్నారని, సగటున 30 క్వింటాల పంట వచ్చి ఎకరాకు ?30,000 వరకు నష్టం జరుగుతోందని వివరించారు. "గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సహాయం చేసింది. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా వెంటనే స్పందించాలి" అని అన్నారు. గ్రామ గ్రామాన మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతోపాటు బోనస్ చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైతే, రైతులను కూడదీసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, నోముల లక్ష్మారెడ్డి, సిరిపూర్ పీఏసీసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, జెడి సుమన్, ఎల్లేటి చిన్నారెడ్డి, భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజా గౌడ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మా అనాథ వృద్ధాశ్రమంలో మరో నలుగురు అభాగ్యులకు అండగ మల్లు గారి నరసయ్య గౌడ్




**గంభీరావుపేట. అక్టోబర్ 6 మనవార్త ప్రతినిధి.** గంభీరావుపేట మండలం కేంద్రంలోని మా అనాధ అబాగ్యుల వృద్దాశ్రమంలో మరో నలుగురు అనాధ అబాగ్యులకు ఆశ్రమ నిర్వాహకులు, నంది అవార్డు గ్రహిత మల్లుగారి నర్సయ్య గౌడ్ ఆశ్రయం కల్పించారు.జక్కని సత్యనారాయణ కొలనూరు అంగవైకల్యం, వేముల లక్ష్మిపతి జగిత్యాల, గాజుల లింబాద్రి గాజుల రేణుక వృద్ధ దంపతులయినా అభాగ్యులకు వృద్ధులకు వికలాంగులకు జీవిత చరమాంకంలో సేవ చేసుకునే అదృష్టం కలిగినందుకు ఆనందంగా ఉందని నిర్వాహకులు నర్సయ్య గౌడ్ అన్నారు.

## నార్సింగి మండల వ్యవసాయ అధికారిగా భరత్ కుమార్...




**నార్సింగి అక్టోబర్ 6( మన వార్త ప్రతినిధి)**
నార్సింగ్ మండలం వ్యవసాయ అధికారిగా భరత్ కుమార్ నేడు బాధ్యతలను చేపట్టారు, సిద్దిపేట జిల్లాలో ఏఈఓగా బాధ్యతలు నిర్వహించిన భరత్ కుమార్ ప్రమోషన్పై వ్యవసాధికారిగా నార్సింగ్ మండలానికి రావడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించే తమ పంటలపై రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న సమాచారం అందించాలని, రైతులు విత్తనాలు మందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదులు పొందాలని, దుకాణదారులు కూడా ఈ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని ఎరువులు విక్రయించే సమయంలో తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని ఆయన తెలిపారు,

## నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం

**–సత్యనారాయణ మరణం బాధాకరం...**
**–నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం...**
**–నియోజకవర్గ శాసనసభ్యులు కూనం నేనీ సాంబశివరావు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాలి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 6 (మన వార్తా ప్రతినిధి) జూలూరుపాడు :** సీపీఐ సీనియర్ నాయకులు వల్ల పిన్ని సత్యనారాయణ మరణం బాధాకరమని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని



వారి కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు సోమవారం కొత్తూరు గ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు , సత్యనారాయణ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశాడని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నిజాయితీ గల నాయకుడని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు , నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు ఎస్కే నాగుల మీరా, యలంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, యాస రోశయ్య గుండె పిన్ని మధు గార్లపాటి వీరభద్రము, గుడిమెట్ల సీతయ్య కొండ వీరయ్య, పాలెపు ప్రభాకర్ నిమ్మటూరి లచ్చయ్య ,పత్తిపాటి మహేష్ రోశారావు రమణయ్య సొసైటీ మాజీ చైర్మన్ పొలదాసు కృష్ణమూర్తి కాంగ్రెస్ నాయకులు నున్న కృష్ణయ్య తదితరులు నివాళులర్పించారు

## పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే మాకు ముఖ్యం...




**–మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డి...**

**నార్సింగి అక్టోబర్ 6( మన వార్తప్రతినిధి)** పదవుల కన్నా కాంగ్రెస్ పార్టీ, బలపరిచిన అభ్యర్థుల గెలుపే తమకు ముఖ్యమని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బక్కన్నగారి సంపత్ రెడ్డి లు అన్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే ఈ సారి స్థానిక ఎన్నికలలో తామూ పోటీ చేయాలని అనుకున్నామని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన బీసీ ల 42 శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయడం అన్నింటి కంటే ముఖ్యమని, హర్షణీయమని అన్నారు. నార్సింగి జెడ్పీటీసీ స్థానం ఎస్సీ జనరల్, ఎంపీపీ ఎస్సీ జనరల్, ఎంపీటీసీ 1 బీసీ వుమెన్, ఎంపీటీసీ 2 బీసీ జనరల్, సర్పంచ్ బీసీ వుమెన్ రావడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. అన్ని స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడే అభ్యర్థులకు తాము పూర్తి మద్దతు ఇస్తామని, భారీ మెజారిటీ తో గెలిపించడానికి కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకతాటి పై రావాలని, అంతర్గత విభేదాలను, వర్గ రాజకీయాలను పక్కన బెట్టి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కష్ట పడాలని పిలుపునిచ్చారు. మండలం అభివృధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు తోనే సాధ్యమని, ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించాలని, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని రాజేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల నిర్వహణలో పీవో.ఏపీవోల పాత్ర కీలకం



**-వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం...**

**పెబ్బేరు.అక్టోబర్ 06 (మన వార్త ప్రతినిధి)** ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో పిఓలు, ఏపీఓల పాత్ర కీలకమని వనపర్తి ఆర్డీవో సుబ్రమణ్యం అన్నారు. ఎంపీడీవో రోజా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల శిక్షణ కార్యక్రమానికిఆయన ముఖ్య అతిథగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలను తెలుసుకొని ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దారు మురళీ గౌడ్, ఎంఈవో ఎస్. జయరాములు, మాస్టర్ ట్రైనర్లు కే.చంద్రశేఖర్ రెడ్డి, బి.రవికుమార్, డి. చిన్న రాములు, ఎల్లస్వామి, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మీ రాజకీయ లబ్ధికోసం ప్రజలను ఎన్నికల ముందు తప్పుదోవ పట్టిస్తున్నారు



**– బి ఆర్ ఎస్ కా డోఖా కార్డ్ విడుదల చేసిన ఎంపీ కావ్య ఎమ్మెల్యేలు కె ఆర్, నాయిని...**

**హనుమకొండ అక్టోబర్ 06(మనవార్త ప్రతినిధి):**పదేళ్ల పరిపాలనలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక భారాన్ని మోపిన బి ఆర్ ఎస్ నేతలు బాకీ కార్డ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు.సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు,వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీమతి కడియం కావ్య తో కలిసి పాల్గొన్నారు.పదేళ్ల గత బి అర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను విస్మరించిన హామీలపై బిఆర్ఎస్ కా డోఖా కార్డ్ పేరుతో కార్డులను విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లలను పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ప్రజలిచ్చిన అధికారాన్ని పూర్తిగా స్వప్రయోజనాలకు వాడుకున్నారని,రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.ప్రజలు మర్చిపోలేదు దశాబ్దం పాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి, ఏవీ పూర్తి చేయకుండా మధ్యలో వదిలేసింది.కాంగ్రెస్ మాట మీద నమ్మకం ఉన్న పార్టీ. మేము ఇచ్చిన హామీలను దశల వారీగా,ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం.టీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఉన్న ఏకైక పని తప్పులను కప్పిపుచ్చుకోవడం, ప్రజల దృష్టి మళ్లించడం మాత్రమే.టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దగా ప్రచారం చేసింది.వేలాది కుటుంబాలు నేడు షీట్ ఇళ్లోఅద్దె ఇళ్లో ఉంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి ఫండ్‌లు విడుదల చేసింది.టీఆర్ఎస్ రైతు బంధు, రైతు బీమా అని గొప్పగా చెప్పుకున్నా, వాస్తవానికి రైతులకు రుణాలు మాఫీ కాలేదు.పంట కొనుగోలు కేంద్రాల్లో బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంచారు.ఎరువుల కొరత, విత్తనాల కొరత రైతు దైనందిన కష్టాలు టీఆర్ఎస్ పాలనలో పెరిగాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటి బడ్జెట్‌లోనే రైతులకు పంటల బీమా పునరుద్ధరణ,సమయానుసారం ఎరువుల సరఫరా చర్యలు తీసుకుంది.మార్కెట్‌లో కనీస మద్దతు ధర ఎమ్మెస్ పి హామీగా ఇచ్చి అమలు చేయడం మొదలుపెట్టింది.టీఆర్ఎస్ 2018లో ఇచ్చిన హామీ ప్రతి నిరుద్యోగ యువకుడికి 3,016 భృతి.పదేళ్లపాటు అధికారంలో ఉన్నా, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.పరీక్షల వాయిదాలు, పేపర్ లీక్‌లు, అవినీతి యువత భవిష్యత్తుతో చెలగాటమాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రిక్రూట్‌మెంట్ ప్రక్రియలను వేగవంతం చేసింది.టీఆర్ఎస్ పాలనలో పాఠశాలలు మూతపడ్డాయి,హాస్టళ్లు మూసివేశారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కోట్లలో పెండింగ్‌లో ఉన్నాయి.డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలలు కొత్తగా ఎక్కడా ప్రారంభం కాలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి మళ్లీ జీవం పోస్తోంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయడం మొదలుపెట్టింది.ప్రభుత్వ కళాశాలలకు ఫ్యాకల్టీ నియామకాలు జరుగుతున్నాయి.టీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్‌కు స్మార్ట్ సిటీ హామీ ఇచ్చినా,దాని అమలు వద్ద ఆగిపోయింది.మీరు చేస్తున్న బాకీ ప్రచారంలో మేము ప్రజలకు బాకీ ఉన్నమాట నిజమే అని ఓటు వేసి గెలిపించిన ప్రజలకు బాకీ ఉండటంలో తప్పు లేదని దుయ్యబట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బి ఆర్ ఎస్ బాగోతాలను ప్రజలకు చేరువ అయ్యేలా బి ఆర్ ఎస్ కా దోఖా ను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత




**జమ్మికుంట, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి)** పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ అందజేశారు.రాసపల్లి సుమన్ అనే వ్యక్తి విలాసాగర్ గ్రామంలో తన చరవానికి పోగొట్టుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ సిఐని సంప్రదించాడు. ఫోన్ల ఐఎంఈఏ నంబర్ ద్వారా సీ ఈ ఐ ఆర్ పోర్టల్ తో మొబైల్ ని పట్టుకొని బాధితునికి అందజేశారు. ఎవరైనా తన మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నప్పుడు వెంటనే సీ ఈ ఐ ఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేపించుకోవాలని సీఐ సూచించారు.

# పేదింటి వైష్ణవికి గోల్డ్ మెడల్...

**– హర్షం వ్యక్తం చేసిన అజ్జకొల్లు గ్రామస్తులు..**
**– పేదింటి బిడ్డ కల నెరవేరిన వేళ...**

**దేవరకద్ర,అక్టోబర్06(మన వార్త ప్రతినిధి)** యువత తలుచుకుంటే ఎంతటి సాహసానికైనా దిగుతారు. పేద,ధనిక,ఆడ,మగ అనే భేదాలు లేకుండా కష్టపడితే పేదింటి బిడ్డ కూడా సాధించలేనిది



ఏమి ఉండదు.ఇక తాజాగా పేద కుటుంబానికి చెందిన ఓ యువతి సొంత గ్రామానికి తెలంగాణ రాష్ట్రానికి ఇండియా స్థాయిలో పేరు తీసుకొచ్చింది.ఇప్పుడా గ్రామస్థులు ఆ యువతి పేరు చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఏకంగా తెలంగాణ రాష్ట్రంలోని మొదటి బంగారు పతకం అందుకొని అందరిచేత శెభాష్ అనిపించుకుంటుంది. వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకోల్లు గ్రామానికి చెందిన కరిక పద్మ నాగేష్ యాదవ్ దంపతుల కుమార్తె వైష్ణవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లాక్ రాజ్ ఛాంపియన్ ఫస్ట్ సీనియర్ సౌత్ జోన్ -2025 ఆంధ్రప్రదేశ్ లో గోల్డ్ మెడల్ సాధించింది.రాష్ట్రానికి మొదటి ప్రైజ్ పేదింటి బిడ్డ గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్జకొల్లు గ్రామానికి వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించినందుకు అభినందించి,ఘనంగా సన్మానించారు.వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి,సాయిబాబా,మాజీ సర్పంచ్ సత్యం,రాజిరెడ్డి,కుర్వ నరసింహ,పొలిటికల్ మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ తర్నికల్ గ్రామంలోబీసీలకు ,ఎస్సీలకుఅన్యాయం జరిగిందంటూ ఆర్డీవోకి వినతి పత్రంఅందజేత



**కల్వకుర్తి.అక్టోబర్ 6 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామ ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటివరకు ఎస్సీ, బీసీ లకు రిజర్వేషన్ల విషయంలో తమ గ్రామానికి తీవ్రంగా అన్యాయం జరిగిందని2025 మొన్నటి వెలువడినరిజర్వేషన్లలోసర్పంచు,వార్డుల రిజర్వేషన్లు పూర్తిగా బీసీలు ఉన్నచోట ఎస్సి రిజర్వేషన్ ఇచ్చారని,బీసీలు ఉన్న చోట ఎస్సీలకు రిజర్వేషన్ చేయబడినయని తర్నికల్ గ్రామస్తులు తెలిపారు.తర్నికల్ గ్రామంలో అత్యధిక ఎస్సీ జనాభా గల గ్రామపంచాయతీ అని.అలాంటి తర్నికల్ గ్రామానికి ఇప్పటివరకూ సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్ రాలేదని ఇలా ఉంటే సామాజిక న్యాయం జరగాలన్న బహుజనులు సర్పంచ్లు కావాలన్న రిజర్వేషన్లను మార్చి ఇవ్వాలని,ఎస్సీ వర్గాలకు తమ తర్నికల్ గ్రామంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఇప్పటికైనా తమ గ్రామం పైన ప్రత్యేక చొరవ చూపి రిజర్వేషన్లను మార్చి ఎస్సీ లకు,బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు గ్రామ ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో తర్నికల్ గ్రామస్తులు తాళ్ల సురేష్ గౌడ్ , గోరటి శ్రీనివాసులు.వర్కాల దేవయ్య. తదితరులు ఉన్నారు

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు




**–వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...**

**హనుమకొండ అక్టోబర్ 06(మనవార్త ప్రతినిధి):**స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్,హనుమకొండ,జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్,రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు,ఏసీపిలు,జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు,చెక్ పోస్టుల ఏర్పాటు,బందోబస్తు,స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు,ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, డీసీపీలు,జిల్లా పంచాయతీ అధికారులు,జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్,జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు.గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం,నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపిలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లను, ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసి డబ్బు,మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవో లు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్,సస్వరూప,ఆర్డిఓ ఉమారాణి,ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ప్రత్యేక క్యాంప్..




**జమ్మికుంట, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక క్యాంపు ను ఆబాదిజమ్మికుంట లో నిర్వహించారు.ప్రభుత్వ బడులలో చదువు మీ పిల్లల్ల భవిష్యత్తుకు వెలుగు అనే నినాదంతో ప్రజల్లో చైతన్యంతెచ్చేందుకు పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ పి ఓ శ్రీధర్ మాట్లాడుతూ సర్కారు బడులపై ప్రజలకు నమ్మకం కలిగేలా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు.5 రోజులుగా ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ బడులలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కలిపిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల తో పాటు ఆబాది పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు .

# జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం




**గంభీరావుపేట అక్టోబర్ 6 మనవార్త ప్రతినిధి..** విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన లాయర్ను వెంటనే బార్ కౌన్సిల్ నుంచి అతని మెంబర్షిప్ ను రద్దు చేసి, వెంటనే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. అతనిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. సుప్రీంకోర్టు సిజెఐ మీద దాడి ప్రజాస్వామ్యం పై మరియు భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలి. ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు

# మార్వాడి గో బ్యాక్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులుగా డా పిడమర్తి రవి




**జహీరాబాద్, అక్టోబర్ 6 (మన వార్త):** మర్వాడి గో బ్యాక్ రాష్ట్ర జెఏసి అధ్యక్షుడిగా డాక్టర్ పిడమర్తి రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం వ్యవస్థాపక సంఘం సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి రాములు నేత ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్వాడి నకిలీ దందాలకు మోసాలకు వ్యతిరేకిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల కలిసి పిడమర్తి రవి ని జేఏసీ చైర్మన్ గా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాములు నేత ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. త్వరలో జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టి ఉత్తర భారతీయుల నకిలీ మోసాల వ్యాపారులను ఎండగట్టి తెలంగాణ వ్యాపారులను ప్రజలను చైతన్యం చేస్తామని జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి సభను ఉద్దేశించి మాట్లాడినట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాలు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వ్యాపారులు, చేతి వృత్తుల కార్మికులు పాల్గొన్నారన్నారు.

## గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పరిస్థితులు పరిశీలించిన కేంద్ర అధికారి



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 06, మన వార్త ప్రతినిధి.**
గిరిజన గ్రామాల అభివృద్ధిపై కేంద్ర అధికారుల పరిశీలన అత్యధిక శాతం గిరిజనులు నివసించే ఈ జిల్లాలో గిరిజన గ్రామాలను న్యూఢిల్లీలోని ఎకనామిక్ అఫైర్స్ విభాగం కేంద్ర ప్రభారి అధికారి సల్మాన్ ఆరోగ్యరాజ్ ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన కుటుంబాలు, విద్యార్థులు, యువతీ యువకులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. గిరిజన గ్రామాల్లో ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన సల్మాన్ ఆరోగ్యరాజ్, వారి జీవన విధానాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. గ్రామాల్లో ఏర్పాటైన మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, ఆరోగ్య, ఉపాధి అవకాశాలపై సమీక్ష జరిపి, ప్రభుత్వం చేపట్టిన పథకాల ఫలితంగా గిరిజనుల ఆర్థిక, సామాజిక స్థితిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించి, భవిష్యత్‌లో మరింత సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టేలా శాస్త్రీయ సూచనలు సిద్ధం చేయనున్నట్లు సల్మాన్ ఆరోగ్యరాజ్ తెలిపారు. అత్యధిక శాతం గిరిజనులు నివసించే ఈ జిల్లాలో గిరిజన గ్రామాలలో గిరిజన కుటుంబాలకు, విద్యార్థినీ విద్యార్థులకు, యువతి యువకులకు కల్పిస్తున్న వివిధ సదుపాయాలు మరియు సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు పాటిస్తూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధిదిశగా అడుగులు వేస్తూ అభివృద్ధి పథంలో నడుస్తున్న గిరిజనుల యొక్క అభివృద్ధి పలాలను పరిశీలించడానికి వచ్చి గ్రామాలను తిరిగి గిరిజనులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వారి ద్వారానే అడిగి తెలుసుకున్నానని గిరిజనులు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని ఎకనామిక్ అఫైర్స్ న్యూఢిల్లీ కేంద్ర ప్రభరి ఆఫీసర్ సల్మాన్ ఆరోగ్యరాజ్ ఐఏఎస్, అన్నారు. సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు భద్రాచలం ఐ టి డి ఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాల పరిశీలనలో భాగంగా మరియు ట్రైబల్ మ్యూజియంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్టతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనీ ఆదివాసి గ్రామీణ ప్రాంతాలలో గిరిజనులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధంగా వారికి సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునే గిరిజనులకు ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలు, నాయకపోడు గిరిజనుల సాంప్రదాయ బొమ్మల తయారీ కేంద్రం, గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలు, గిరిజన విద్యార్థులకు చదువుతోపాటు అందిస్తున్న సౌకర్యాలు, గిరిజన రైతులు ఏర్పాటుచేసిన వెదురు మరియు మునగ చెట్ల పెంపకం ప్లాంటేషన్, చేపల చెరువు పరిశీలించి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియమును సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు తెలిసే విధంగా మ్యూజియం రూపకల్పన చేసి పాత తరం వస్తువులు ఆభరణాలు మరియు వారి జీవన విధానాల పెయింటింగ్ చిత్రాలను కళ్ళకు కట్టినట్లు అమర్చడం చాలా బాగుందని, అందుకు ఐటీడీఏ పీవోను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అలాగే గిరిజనుల జీవిత చరిత్ర మరియు మ్యూజియంలో పొందుపరిచిన ప్రతి కళాఖండాలను సందర్శకులకు తెలిసే విధంగా తెలుగులో బోర్డులు రాయించడం చాలా బాగుందని అన్నారు. అనంతరం ట్రైబల్ మ్యూజియం సంబంధించిన మెమొంటోను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్ డిప్యూటీ కలెక్టర్లు మురళి, సాయి కృష్ణ, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ అక్టోబర్ 06(మనవార్త ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాంపూర్ లోని వీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, మడికొండ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు ఈ రెండు విద్యాసంస్థల్లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఈవీఎం లను భద్రపరిచే గోదాం భవన నిర్మాణ తుది దశ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తుది దశకు చేరుకున్న పనులను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి కృషి..

**– యాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు...**
**– యాఫీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం...**

**జమ్మికుంట/హుజురాబాద్, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):** ఎల్ఐసి ఏజెంట్లు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు



అన్నారు. సోమవారం హుజరాబాద్ పట్టణంలోని దర్శిని ఫంక్షన్ హాల్ లో లియాఫీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఇటీవల జరిగిన ఎల్ఐసి ఏజెంట్ల ఎన్నికల్లో గెలుపొందిన నాయకులందరూ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ... ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి లియాఫీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా లియాఫీ పోరాట ఫలితంగానే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పాలసీలపై జీఎస్టీ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు లియాఫీ పోరాటం చేస్తున్నదన్నారు. ఏజెంట్లు ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏజెంట్ల సమస్యల పై పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునగాల సమ్మారావు, కోశాధికారి గంట సంపత్, మీడియా ఆర్గనైజర్లుగా కుడుతాడి బాపురావు, పంజాల తిరుపతి, సత్యరాజ్, బత్తుల రాజలింగం, ఉపాధ్యక్షులుగా, జాయింట్ సెక్రెటరీలుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అడ్వైజర్లుగా, మహిళా విభాగం ఆర్గనైజర్ లుగా మాటికె స్వప్న, ఆకుల లలిత, ఇంద్రాదేవి, మల్లీశ్వరి, స్వరూప, మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**జమ్మికుంట/హుజూరాబాద్, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్య పల్లె జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ లో చదివిన 2009బి2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం వరంగల్ రోడ్డు లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. దాదాపు 15 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకున్న స్నేహితులు తమ అనుభవాలను, ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తమకు దూరమైన ఉపాధ్యాయులను తలచుకొని వారికి రెండు నిమిషాలు మౌనం ప్రకటించారు. అనంతరం తమ ఉపాధ్యాయులను శాలువలతో సత్కరించి, ఆట పాటలతో హోరెత్తించారు.

## గణేష్ ఎంబీబీఎస్ చదువు బాధ్యత కేటీఆర్ ది..




**–మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్...**

**హనుమకొండ అక్టోబర్ 06(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 4వ డివిజన్ పెద్దమ్మగడ్డకు చెందిన తల్లిదండ్రుల లేని ప్రతిభావంతుడైన పేద విద్యార్థిఆర్ముళ్ల గణేష్ ఎంబీబీఎస్ సీటు సాధించగా. ఆర్థిక సాయం కోసం మాజీ మంత్రివర్యులు కేటీఆర్‌ను ట్విట్టర్ ద్వారా కోరగా. కేటీఆర్ స్పందించారు. ఈ నేపథ్యంలో బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం గణేష్ అనే విద్యార్థికి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు. ఇచ్చిన హామీ మేరకు 1 లక్ష 50 వేల రూపాయలను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. ఉద్యమనేత, తెలంగాణ తొలిముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉద్యమ సమయంలో ప్రజల కష్టాలకు చలించే 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ సాధించడం జరిగింది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్నదాతలు, నేతన్నలు, సబ్బండ వర్గాల్లో అనేక ఆత్మహత్యలు జరగగా. ఆ ఆత్మహత్యలను 10 ఏండ్ల పాలనలో అరికట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం అందేందుకు 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో కృషి చేయడం జరిగిందని అన్నారు. సాయం అవసరమైన వేలాది మందికి తోడుగా నిలిచిన మనసున్న నేత కేటీఆర్ అని తెలిపారు ఆర్ముళ్ల గణేష్ ఎంబీబీఎస్ చదువేందుకు అయ్యే పూర్తి ఖర్చును కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ తరపున అందించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. తక్షణ సాయంగా ఈ విద్యా సంవత్సరానికి అవసరమయ్యే 1 లక్ష 50 వేల రూపాయలను కేటీఆర్

## చేతి రాత తో నైపుణ్యం పెరుగుతుంది..



**జమ్మికుంట, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని బాలుర పాఠశాలలో చేతిరాత పోటీలను నిర్వహించారు. హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో సోమవారం 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు చేతి రాత పోటీలు నిర్వహించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి పది మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డు ఉపాధ్యాయులు) శంకరనారాయణ డిక్షనరీ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు, మండల విద్యాధికారి హేమలత చేతులమీదుగా అందించారు. సెల్ ఫోన్ ల వాడకం పెరగడం తో చేతిరాత తగ్గుతున్నదని, చేతి రాతతో పోటీతత్వం, నైపుణ్యం పెరుగుతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## న్యాయం చేయమని వెళితే కల్వకుర్తి డిపో మేనేజర్ దురుసుగా ప్రవర్తన



**కల్వకుర్తి. అక్టోబర్ 6. మన వార్త ప్రతినిధి.**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఆర్టీసీ డిపో ముందుహా ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులు బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్, గోపాల్, దుర్గాప్రసాద్, నరసింహ జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, బాబి, సిపిఐ పరుశురాం, సిపిఎం ఆంజనేయులు, హా ధర్నా చేపట్టారు. గాయపడిన బాధితురాలికి న్యాయం చేయాలనిమాట్లాడడానికి వెళ్లిన నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన గండోజి సరస్వతి తేదీ 29/09/25 రోజు సాయంత్రం సంతోష్ నగర్ నుండి కల్వకుర్తికి ఆర్టీసీ బస్సులో ప్రయాణించింది, ఆ బస్సుహా ఆమనగల్ సమీపములో రాగానేహా వెనకనుండి వేరే వాహనం ఢీకొనగా బస్సు లోని సరస్వతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈవిషయం డిపో మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లగా, డిపోలో కంప్లైంట్ చేయమనగా కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కానీ వారం రోజుల తర్వాత ఈ రోజు మాట్లాడటానికి రమ్మని అది ప్రైవేట్ బస్ మాకు ఆర్టీసీ కీ సంబధం లేదు బుకాయిస్తూ. హా మీరు ఏమైనా మాట్లాడా లనుకుంటే బస్ ఓనర్ తో మాట్లాడు కోండి అని డియం సుభాషిని, చాలా చులకనగా సమాధానం చెప్పడం జరిగిందన్నారు. హా బాధితురాలికి న్యాయం చేయాలని గంటసేపు డిపో ముందుహా బైఠాయించి ధర్నా చేపట్టారు. న్యాయం జరిగే వరకూ కదిలేది లేదని కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన మండల విద్య అధికారి



**హసన్ పర్తి అక్టోబర్ 06(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల, హసన్పర్తిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ నాయకత్వంలో నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి ఎన్ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తు చేసిన విద్యార్థులందరికీ ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌ను సాధించాలి. ఈ స్కాలర్షిప్ ద్వారా విద్యార్థులు సంవత్సరానికి రూ. 12,000 చొప్పున నాలుగు సంవత్సరాలకు రూ. 48,000 వరకు పొందవచ్చు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఈ పరీక్షకు సంసిద్ధం చేయాలి. ఇది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక వరం లాంటిదని" అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు న్యాయవాది రవీందర్, మల్లికార్జున్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయం చేయడం మా సంస్థకు గౌరవంగా భావిస్తున్నాం. అవసరమైన సపోర్ట్‌ను ఎప్పుడూ అందిస్తాం" అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ. సుమాదేవి మాట్లాడుతూ మా పాఠశాల నుండి ఎక్కువమంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌లో ఎంపికవ్వడానికి ఉపాధ్యాయులంతా కృషి చేస్తున్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు శశికళ, ఆ. ధర్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ముగిసిన కామారం తాండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్...




**-విన్నర్ కప్పు తో పాటు 25 వేల నగదును గెలుచుకున్న బంజారా బుల్స్...**

**చిన్న శంకరంపేట అక్టోబర్ 6 ( మన వార్త ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండలం మదూరు శివారులో కామారం తండా ప్రీమియర్ క్రికెట్ లీగ్ మ్యాచ్ గత ఆరు రోజులుగా కొనసాగుతున్నాయి ఈ టోర్నమెంట్లో నాలుగు టీంలు పాల్గొనగా నేడు ఫైనల్ మ్యాచ్లో బంజారాహిల్స్ ఎన్ఎస్ బ్రదర్స్ టీమ్ లు తలపడ్డాయి, టాస్ గెలిచిన ఎన్ఎస్ బ్రదర్స్ టీం ఫీల్డింగ్ ఎంచుకోగా బంజారా బుల్స్ బ్యాటింగ్ నిర్వహించారు 12 ఓవర్లలో 53 బంజారా బుల్స్ 54 పరుగుల విజయలక్ష్మితో బరిలో దిగిన ఎంఎస్ బ్రదర్స్ టీం 44 పరుగులు చేసి ఆల్ అవుట్ కావడంతో 9 పరుగుల తేడాతో బంజారాబుల్స్ జట్టు విజయం సాధించింది, మొదటి బహుమతిని గెలుచుకున్న బంజారా బుల్స్ కు విన్నర్ కప్పుతో పాటు 25 వేల రూపాయల నగదును, రన్నర్ కప్పును గెలుచుకున్న ఎన్.ఎస్ బ్రదర్స్ టీంకు రన్నర్ కప్పు తో పాటు 15వేల రూపాయల నగదును కాంగ్రెస్ నాయకులు మోహన్ నాయక్ చేతుల మీద అందజేశారు, కామారం తండా ప్రీమియర్ క్రికెట్ మ్యాచ్ కు సహకరించిన కాంగ్రెస్ నాయకులు రాజ్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు పట్లూరి రాజు లకు వారు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మోహన్ నాయక్ మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది అని ఓడిపోయిన క్రీడాకారులు నిరాశకు గురికాకూడదని ఆయన తెలిపారు, క్రీడలు శారీరక దారుఢ్యం తో పాటు స్నేహ సంబంధాలకు ఎంతో దోహదపడతాయని, క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు అంతా కూడా స్నేహ సంబంధాలతో క్రీడలలో పాల్గొనాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో గణేష్, రవిచంద్ర, విట్టల్, భాస్కర్, దేవ్లా, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## క్వింటాల్ పత్తి 6,500 పలికింది..



**జమ్మికుంట, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ కు కొత్త పత్తి సోమవారం రూ 6,500 పలికింది. 28 వాహనాలలో 190 క్వింటాల పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు. మోడల్ ధర రూ 6100, కనిష్ట ధర 5500 పలికింది. సంచులలో కొత్తపత్తిని 12 మంది రైతులు 16 క్వింటాలు విక్రయానికి తీసుకొని వచ్చారు. గరిష్ఠ ధర రూ 6000, మోడల్ ధర రూ 4300,కనిష్ట ధర రూ 4000 వ్యాపారులు కొనుగోలు చేశారు.

## సీనియర్ కోర్టు ఏపీపీ, ప్రత్యేక ఆహ్వానితులకు సన్మానం

**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం....**



**వేములవాడ అక్టోబర్ 06 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ సబ్ కోర్ట్ ఏపీపీ అవధూత రజనీకాంత్, బార్ అసోసియేషన్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమింపబడ్డ కే. విద్యాసాగర్ రావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గోగికారి శ్రీనివాసలను బార్ అసోసియేషన్ హాల్లో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు బార్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కోర్ట్, జెసిజె కోర్టు ఏపీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, గుండ రవి, పిట్టల భూమేష్, కే విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, కటకం జనార్ధన్, పెంట రాజు, క్రాంతి కుమార్, రేగుల రాజ్ కుమార్, మనోహర్,అనిల్ ,మధు , శ్రీకాంత్, జెట్టి శేఖర్,జనార్దన్ ,మల్లేష్ , మహేష్ మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, అన్నపూర్ణ, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి



**-జిల్లా కలెక్టర్ ఎం. హరిత...**
**-ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం...**
**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 06 ( మన వార్త ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా, ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవకుడిని వరించిన రాష్ట్రపతి అవార్డు ప్రభుత్వ విప్ అది శ్రీ నివాస్, పలువురి అభినందన




**వేములవాడ, అక్టోబర్ 06 ( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ గ్రామీణ మండలం నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగపల్లి మల్లేశం- భాగ్య దంపతుల కుమారుడు మని సాయి వర్మ నేషనల్ సర్వీస్ స్కీమ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసిన సమాజ సేవకు గానూ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా సోమవారం ఢిల్లీలోని రాజ్ భవన్ లో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మని సాయి వర్మ కు శుభాకాంక్షలు తెలిపారు. యువత మరిన్ని మంచి పనులు చేసి రాష్ట్రానికి మరెన్నో అవార్డులు తేవాలని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా కుమ్మరి కుల సభ్యులు మని సాయి వర్మని అభినందించారు.

## గ్రీన్ ఫీల్డ్ నాగపూర్- హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి డీపీఆర్ నమూనా



**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ హాజరైన జిల్లా కలెక్టర్ ఎం. హరిత...**
**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -06 ( మన వార్త ప్రతినిధి)**
మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల్లో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కార్ అభివృద్ధికై డిపిఆర్ నమూనా రూపొందించే విషయమై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ సమీక్షించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల్లో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కార్ అభివృద్ధి కోసం డిపిఆర్ నమూనా సిద్ధం చేసే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా నుంచి కలెక్టర్ ఎం. హరిత హాజరయ్యారు. నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు నేషనల్ హైవే అభివృద్ధి డిపిఆర్ నమూనాలో భాగంగా ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్,రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. సమావేశంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీఐ వడ్డీ రేట్ల ప్రకటన బ్యాకింగ్ సెక్టార్‌కు పాజిటివ్‌గా మారింది




బ్యాంకింగ్, ఫైనాన్సియల్ రంగాల్లో కొనుగోళ్లు దేశీయ సూచీలను లాభాల బాట పట్టిస్తున్నాయి. ఈ రెండు రంగాల్లోని పలు స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో పాటు భవిష్యత్తు ఆశాజనకంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు ఐపీవో జోష్ కూడా సూచీలను ముందుకు నడిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతన్నాయి. గత శుక్రవారం ముగింపు (81, 207)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 70 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. ఆర్బీఐ వడ్డీ రేట్ల ప్రకటన బ్యాకింగ్ సెక్టార్‌కు పాజిటివ్‌గా మారింది. ప్రస్తుతం ఉదయం 9:45 గంటల సమయంలో సెన్సెక్స్ 161 పాయింట్ల లాభంతో 81, 368 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 48 పాయింట్ల లాభంతో 24,943 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బీఎస్ఈ లిమిటెడ్, డెలివరీ, మ్యాక్స్ హెల్త్‌కేర్, బజాజ్ ఫైనాన్స్, ఫోర్టిస్ హెల్త్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. సమ్మన్ క్యాపిటల్, వోడాఫోన్ ఐడియా, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, అవెన్యూ సూపర్ మార్కెట్, జిందాల్ స్టీల్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 92 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 308 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.75గా ఉంది.

## పండుగల సమయంలో పెరుగుతున్న విమాన ఛార్జీలకు

# బ్రేక్ పడనుందా..



దసరా ముగిసింది. ఇప్పుడు దీపావళి, కార్తీకమాసం, క్రిస్మస్ వంటి పండుగల హంగామా మొదలవుతోంది. ఈ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణాలు చేసేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉండటం సహజం. కానీ పండుగల సీజన్ వచ్చినప్పుడల్లా విమాన టికెట్ల ధరలు పెరుగుతుంటాయి. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి. అధిక ధరలతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో డీజీసీఏ రంగంలోకి దిగింది. పండుగల రద్దీని దృష్టిలో పెట్టుకుని, టికెట్ ధరలను నియంత్రించాలని సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ డీజీసీఏకి ఆదేశించింది. ఎయిర్‌లైన్స్‌తో చర్చించి, అవసరమైన చోట ఎక్కువ ఫ్లైట్లను నడిపించాలని సూచనలు ఇచ్చింది. దీంతో ప్రయాణికులు ఈ సీజన్‌లో పెరిగే టికెట్ ధరల నుంచి ఊపశమనం పొందనున్నారు. ధరల పెరుగుదలను అదుపు చేయడానికి ఎయిర్‌లైన్స్‌తో కలిసి పని చేస్తోంది. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, పండుగల సీజన్‌లో అదనపు విమానాలను నడపమని ఎయిర్‌లైన్స్‌కు సూచించింది. దీంతో ప్రయాణికులకు సీట్లు ఎక్కువగా అందుబాటులో ఉంటాయి. ధరలు కూడా అదుపులోకి వస్తాయి. ఈ క్రమంలో ఎయిర్ ఇండియా %ఢ% ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్: 20 రూట్లలో 486 అదనపు విమానాలు నడపనున్నాయి.

# ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

- **ముంబయిలో టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి నారా లోకేశ్ సమావేశం...**
- **ఐటీ, ఈవీ, ఏరోస్పేస్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం...**
- **విశాఖ, శ్రీసిటీ, మచిలీపట్నంలలో యూనిట్ల ఏర్పాటుకు కీలక ప్రతిపాదనలు...**
- **అవసరమైన భూమి, ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రభుత్వ హామీ...**



ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు ముంబయిలో టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు రంగాల్లో టాటా గ్రూప్ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో టాటా గ్రూప్‌కు చెందిన వివిధ కంపెనీల సీఈవోలు, ఎండీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఈ నెలలో విశాఖపట్నంలో జరగనున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని చంద్రశేఖరన్‌ను మంత్రి లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపట్టగల ప్రాజెక్టులపై రంగాలవారీగా సమగ్ర ప్రతిపాదనలు ఆయన ముందుంచారు. విశాఖపట్నాన్ని తూర్పు తీరంలో కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా, అక్కడ టాటా ఎల్క్సీ రీజనల్ ఆఫీస్ లేదా ఇంజనీరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. అలాగే, సాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ఆధారిత టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీ వంటి అధునాతన రంగాలలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరో కీలక ప్రతిపాదనగా, టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో (అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్) యూనిట్‌ను స్థాపించే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన భూమిని ప్రభుత్వమే ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద కేటాయిస్తుందని హామీ ఇచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) హబ్‌గా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో శ్రీసిటీలో టాటా ఆటోకాంప్ ద్వారా ఈవీ విడిభాగాలు, అధునాతన కంపోజిట్ తయారీ యూనిట్లను స్థాపించాలని లోకేశ్ కోరారు. పెట్టుబడి పరిమాణాన్ని బట్టి ప్రత్యేక ప్రోత్సాహకాలు, ప్లగ్ అండ్ ప్లే మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఒక ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, రక్షణ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు.

# ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదు



ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి, ప్రజలందరి ఆమోదంతోనే విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, ఈ విషయంలో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగదని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రైతులకు భరోసా ఇచ్చారు. పలాస విమానాశ్రయ నిర్మాణం నేపథ్యంలో నిన్న పలాస రైల్వే గ్రౌండ్స్‌లో పరిసర గ్రామాల రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు రైతులకు హామీ ఇచ్చారు. విమానాశ్రయానికి భూములు సేకరించే ప్రక్రియలో ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి, గ్రామస్థుల అభిప్రాయాలతోనే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సదస్సుకు హాజరైన బిడిమి, మెట్టూరు, చీపురుపల్లి, బేతాళపురం, లక్ష్మీపురం తదితర గ్రామాల ప్రజలు తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేశారు. రైతులు తమ భూములకు అందాల్సిన ధర, స్థానిక ఉపాధి అవకాశాలు, పూర్తిగా భూమిని కోల్పోయే వారికి అదనపు ప్యాకేజీ వంటి అంశాలను నేతల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి గ్రామంలో ఎంత భూమి అవసరమో ముందుగానే తెలియజేయాలని వారు కోరారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రజల అభిప్రాయాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# టమాటా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



- **రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది...**
- **మంత్రి అచ్చెన్నాయుడు**

...

టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ. 18, కనిష్ఠంగా రూ. 9, మోడల్ ధర రూ. 12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్‌కు30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారు. పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# విశాఖకు శివాలిక్ నౌక..




విశాఖపట్నం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌సీఐ) యాజమాన్యం కిందకు వచ్చిన వీఎల్‌జీసీ(శివాలిక్) నౌక తొలిసారిగా దేశంలోని విశాఖపట్నం పోర్టుకు చేరుకుంది. శివాలిక్ నౌకకు సర్బానంద సోనోవాల్ విశాఖ సముద్రంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత సముద్ర రవాణా వాణిజ్య రంగంలో శివాలిక్ కీలకపాత్ర పోషించనుందని సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఈ నౌక తన తొలి ప్రయాణంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పిజీ)ను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. 2030 నాటికి ప్రపంచంలోని షిప్ బిల్డింగ్ దేశాలలో భారత్ టాప్-10లో ఒకటిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి టాప్-5 దేశాలలో భారత్ ఒకటిగా ఉండాలని లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వివరించారు. దేశంలో మెరిటైం అభివృద్ధికి ప్రతి ఏటా రూ.6లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 112 నౌకల తయారీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెలలో నాలుగు షిప్పులకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తామని సర్బానంద సోనోవాల్ తెలిపారు. భారత సముద్ర రవాణా రంగంలో ఇదొక మైలురాయని చెప్పారు. ఏపీలో దుగ్గిరాజపట్నం వద్ద నౌకా నిర్మాణ కేంద్రానికి డీపీఆర్ పూర్తయిందని స్పష్టం చేశారు. దుగ్గరాజుపట్నం వద్ద నౌక నిర్మాణ కేంద్రానికి కేంద్రం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తోందని చెప్పారు. భారతదేశ విదేశీ వాణిజ్యంలో 70 శాతం సముద్ర మార్గాల ద్వారా రవాణా చేయబడతాయని పేర్కొన్నారు. భారతీయ వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించాలనే అమెరికా చర్య అన్యాయం, అసమంజసమైనదని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ఉద్ఘాటించారు.

# కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి



- **జగన్ హయాంలో కల్తీ మద్యంతో ప్రాణాలు తీశారు..**
- **ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ లేదు...**

విశాఖపట్నం : జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని... కానీ కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా..? అని ప్రశ్నించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు హెూంమంత్రి అనిత. ఇవాళ (సోమవారం) కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మన్యం జిల్లా గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులను అనిత పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు హెూంమంత్రి.



ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. వైద్యుల నిపుణులతో ఒక కమిటీ వేశామని.. సమగ్రమైన విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సంధ్యారాణి నిన్న(ఆదివారం) పరామర్శించారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని వ్యాఖ్యానించారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టారని చెప్పుకొచ్చారు. ఎప్పటికప్పుడూ అధికారులు కూడా అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పరిశీలిస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హెూంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.


# విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణాలు



- **ప్రభుత్వమే గ్యారంటీ.. 14 ఏళ్లలో చెల్లించే వెసులుబాటు..**
- **రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చాలని నిర్ణయం..**
- **'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' అమలు బాధ్యత సంక్షేమ శాఖలకే..**
- **కులవృత్తుల ఆధునికీకరణకు పెద్దపీట.. ఆధునిక పనిముట్లు పంపిణీ..**
- **విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త** ...

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే రాష్ట్ర విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనే కలను నిజం చేసేందుకు, పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు అందించే సరికొత్త పథకాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఎంతమంది విద్యార్థులైనా, ఎలాంటి పరిమితులు లేకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. దేశంలోని ఐఐటీ, ఐఐఎం, నీట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివే వారికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమ శాఖలపై మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, ఫరూఖ్, సవిత, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశీ విద్యా రుణాలకు 4 శాతం వడ్డీకే బ్యాంకులు రుణాలు ఇచ్చేలా చూడాలని, దానికి ప్రభుత్వమే గ్యారంటీగా ఉంటుందని హామీ ఇచ్చారు. తీసుకున్న రుణాన్ని 14 ఏళ్లలో తిరిగి చెల్లించే వెసులుబాటు కల్పిస్తామని తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని భావిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లను పూర్తిస్థాయి రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసి, నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలన్నదే తన సంకల్పమని, హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం ద్వారా ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరిచి, ఏడాదిలోగా మరమ్మతులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురుకులాల్లో పరిశుభ్రతకు, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఏర్పాటు చేసి, విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించాలని సూచించారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ. 1,700 కోట్లను విడుదల చేయకపోవడంతో, విద్యార్థులే రూ. 900 కోట్లు చెల్లించారని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇంకా కాలేజీ యాజమాన్యాలకు రూ. 800 కోట్లు బకాయిలు ఉన్నాయని వివరించారు. సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసే బాధ్యతను తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలపడతాయని అన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణ తీసుకురావడం ద్వారానే ఆయా వర్గాలు అధిక ఆదాయం పొందగలవని చెప్పారు. ఆదరణ-3 పథకం కింద ఇచ్చే పనిముట్లు ఆధునికంగా, ఉపయోగకరంగా ఉండాలన్నారు.

## పుచ్చకాయలు అతిగా తింటున్నారా..!



వేసవి కాలంలో పుచ్చకాయలకు ఫుల్లు డిమాండ్ ఉంటుంది. ఈ సీజన్‌లో ఈ పండును ఎక్కువగా తింటారు. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో 92శాతం నీరు, 6శాతం చక్కెర ఉంటాయి. వేసవిలో పుచ్చకాయ తినటం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పుచ్చకాయ శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడంలో సహాయపడుతుంది. శరీరంలో నీటి కొరతను తీరుస్తుంది. అందుకే అందరూ పుచ్చకాయను ఎక్కువగా తింటూ ఉంటారు. పుచ్చకాయను అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. పుచ్చకాయలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమాచారం ప్రకారం, పుచ్చకాయలో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలను మరింతగా పెంచే అవకాశం ఉంది. పుచ్చకాయను అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో వాపు వస్తుంది. దీనివల్ల కాలేయం క్రమంగా బలహీనపడుతుంది. మద్యం సేవించే వ్యక్తులు దీని కారణంగా మరిన్ని సమస్యలను ఎదుర్కొంటారు. ఇది మాత్రమే కాదు డయాబెటిస్ సమస్య ఉన్నవారు పుచ్చకాయను పరిమిత పరిమాణంలో తినాలి. ఎందుకంటే ఇందులోని సహజ చక్కెర మీ బ్లడ్‌షుగర్‌ని పెంచుతుంది. పుచ్చకాయను ఎక్కువగా తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు కూడా వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.. వేసవి కాలంలో ప్రతిరోజూ పుచ్చకాయ తినడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతింటుంది. ఇది తలనొప్పి, కండరాల బలహీనతకు దారితీస్తుంది. కొంతమందికి పుచ్చకాయ తినడం వల్ల అలెర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. పుచ్చకాయను ఎక్కువగా తినడం వల్ల దద్దుర్లు, చర్మం వాపు, మొటిమలు, దురద వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయను ఎక్కువగా తినడం వల్ల శరీరం నీటితో నిండిపోతుంది. అధిక హైడ్రేషన్‌తో బాధపడాల్సి వస్తుంది. పుచ్చకాయలో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అందువల్ల, పుచ్చకాయను ఎక్కువ మొత్తంలో తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా ఉండాలంటే పుచ్చకాయని తక్కువ మోతాదులో తినడం మంచిది.

## పండ్లు ఈ టైంలో తిన్నారంటే ఒంట్లో విషంగా మారుతాయ్..



ఖాళీ కడుపుతో నీళ్లు, కడుపు నిండిన తర్వాత పండ్లు తినాలని పెద్దలు చెబుతుంటారు. కానీ ఇలా చేస్తే డేంజర్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, శరీర రోగనిరోధక శక్తిని పెంచడానికి పండ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పండ్లు తినడానికి ఒక పద్ధతి ఉంది. అలా కాకుండా ఎలాపడితే అలా తినేస్తే మంచికి బదులు శరీరానికి హాని కలిగించే అవకాశమే ఎక్కువగా ఉంటుంది. ఎల్లప్పుడు భోజనం తిన్న తర్వాత మాత్రమే పండ్లు తినాలని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి ఇది నిజం కాదు. ఆయుర్వేదం ప్రకారం సరైన నియమాలను పాటించకుండా పండ్లు తినడం ఒంట్లో విషపూరితంగా మారవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అలాగే వివిధ ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయి. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల అసిడిటీ సమస్యలు వస్తాయి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్ష వంటి పుల్లని పండ్లు కడుపులో ఆమ్ల స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల ఆమ్లత్వ సమస్యలతో బాధపడతారు. ఆమ్లం పెరుగుదలకు పుల్లని పండ్లు కారణమవుతాయి. ఆహారంతో పాటు పండ్లు తినడం వల్ల తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. పండ్లలో ఉండే ఆమ్లం, చక్కెర తలనొప్పికి కారణమవుతాయి. సిట్రస్ పండ్లలో ఆక్టోపమైన్ ఉంటుంది. ఇది తలనొప్పికి కారణమవుతుంది. మీకు మైగ్రేన్ సమస్య ఉంటే, సిట్రస్ పండ్లు, అవకాడోలు, రాస్ప్బెర్రీస్, రేగు పండ్లు, అత్తి పండ్లు, డ్రై ఫ్రూట్స్ తినకపోవడమే మంచిది. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల శరీరంలో విష పదార్థాలు పేరుకుపోతాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం, మలబద్ధకం వంటి అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్ల ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. పండ్లలో ఉండే ఫైబర్ పోషకాల శోషణకు ఆటంకం కలిగిస్తుంది. భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం వల్ల శరీరంలో పోషకాల శోషణ తగ్గుతుంది. ఫలితంగా, ఆహారంలోని పోషక విలువలు కోల్పోతాయి. ఆహారంతో పాటు లేదా కడుపు నిండా పండ్లు తినడం వల్ల కూడా జీర్ణ సమస్యలు వస్తాయి. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల జీర్ణక్రియ తగ్గుతుంది. ఇది జీర్ణవ్యవస్థపై ఒత్తిడిని కలిగిస్తుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం కష్టతరం చేస్తుంది.

## సొరకాయ ఆరోగ్య ప్రయోజనాలు...



సొరకాయ అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కూరగాయ. దీని అధిక నీటిశాతం, పీచు పదార్థం, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి మంచి పోషకాలను అందిస్తాయి. బరువు తగ్గడానికి, జీర్ణక్రియ మెరుగుపరచడానికి, గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి ఇది ఉపయోగకరం. రోజువారీ ఆహారంలో దీన్ని చేర్చుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. సొరకాయ అనేది పౌష్టిక విలువలతో నిండిన అద్భుతమైన కూరగాయ. దీని అధిక నీటిశాతం, పీచు పదార్థం, పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్ల వల్ల ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోజువారీ ఆహారంలో సొరకాయను చేర్చడం ద్వారా శరీరానికి పలు ప్రయోజనాలు పొందవచ్చు. సొరకాయలో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. ఇది ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉంచేందుకు మంచి కూరగాయ. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు కూడా దూరంగా ఉంటాయి. సొరకాయలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రేగుల కదలికలను మెరుగుపరచి మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. మంచి జీర్ణక్రియ కోసం సొరకాయ సహాయం చేస్తుంది. దీని వల్ల ప్రేగులలో గట్ మైక్రోబయోమ్ సరిగ్గా పనిచేస్తుంది. సొరకాయ తక్కువ కేలరీలతో, అధిక ఫైబర్‌తో ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. కాబట్టి తిన్న ఆహార పరిమాణాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. సొరకాయ సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తూ, అదనపు నీరు, విషపదార్థాలను శరీరంలో నుండి బయటకు పంపుతుంది. సొరకాయ తక్కువ గ్లైసెమిక్ సూచిక కలిగి ఉంటుంది. ఇది మధుమేహం ఉన్నవారికి మంచి ఎంపిక. దీనిలో ఉండే ఫైబర్ గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది. కాబట్టి రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగకుండా కాపాడుతుంది. సొరకాయలో పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇందులో ఉన్న మొక్కల స్టెరాల్స్ గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. సొరకాయ ఆయుర్వేదంలో కాలేయాన్ని రక్షించే లక్షణాల కోసం వాడతారు. ఇది విషపదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. కాలేయ సంబంధిత వ్యాధులు, ముఖ్యంగా కొవ్వు కాలేయ వ్యాధి తగ్గించడంలో సహాయపడుతుంది.సొరకాయలో కోలిన్ అనే పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు పనితీరుకు మద్దతు ఇస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. సొరకాయ రసం కొన్నిసార్లు నిద్రలేమి, మానసిక అలసటకు సహజ చికిత్సగా ఉపయోగిస్తారు. సొరకాయలో విటమిన్ సి, జింక్, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మం వృద్ధాప్యాన్ని తగ్గించి, జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. మొటిమలు, చర్మం మంటలను తగ్గించడంలో కూడా ఉపయోగకరంగా ఉంటుంది. సొరకాయ సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తుంది. దీనివల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పంపడంలో సహాయపడుతుంది. మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే మూత్రపిండాల దీర్ఘకాలిక వ్యాధి ఉన్నవారు దీన్ని మితంగా తీసుకోవాలి.

## ఖాళీ కడుపుతో యాపిల్ తింటున్నారా..



ఒక్కో పండుకు ఒక్కో రకమైన ఆరోగ్య ప్రయోజనాన్ని కలిగించే గుణం ఉంటుంది. అందులోనూ ఖరీదైన పండుగా భావించే యాపిల్స్ ను కచ్చితంగా రోజుకి ఒకటైనా తినాలంటారు. అయితే ఈ పండును ఏ సమయంలో తీసుకోవాలనేది కూడా చాలా ముఖ్యమట. ఒక్కో సమయంలో తినడం వల్ల యాపిల్ నుంచి వివిధ రకాల పోషకాలు శరీరానికి అందుతాయని అంటున్నారు. రోజుకో యాపిల్ పండు తింటే డాక్టర్ తో పనిలేదంటారు. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయే కఫాన్ని కరిగిస్తాయి. దీంతోపాటు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రావు. అలాగే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ఖాళీ కడుపుతో ఆపిల్ తినడం వల్ల శరీరం ఆపిల్‌లోని ముఖ్యమైన పోషకాలను సులభంగా గ్రహించగలదు. వాటిలో ప్రోటీన్, ఐరన్ మరియు విటమిన్లు పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మీ శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. మీరు మీ బరువును నియంత్రించుకోవాలనుకుంటే, ఉదయం ఖాళీ కడుపుతో ఒక ఆపిల్ తినండి. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువసేపు ఆకలిని అణిచివేస్తుంది. ఇది అతిగా తినడం నిరోధిస్తుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.యాపిల్స్‌లో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఒక ఆపిల్ తినడం వల్ల కడుపు శుభ్రంగా ఉండి జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. యాపిల్స్‌లో ఫైబర్, విటమిన్ సి మరియు పొటాషియం ఉంటాయి. అవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విటమిన్లు రక్తపోటును నియంత్రిస్తాయి. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఆపిల్ తొక్కలో క్వెర్సెటిన్ అనే ఫ్లేవనాయిడ్ ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. దీన్ని తొక్కతో కలిపి తినడం మంచిది. దీనివల్ల శరీరానికి ఉపశమనం లభిస్తుంది.ఖాళీ కడుపుతో ఆపిల్ తినడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇందులో విటమిన్ సి మరియు ఇతర పోషకాలు ఉంటాయి. అవి శరీరానికి వ్యాధులతో పోరాడటానికి బలాన్ని ఇస్తాయి. ఆపిల్ తినడానికి ఉత్తమ సమయం ఉదయమే అంటున్నారు నిపుణులు. ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, జీర్ణక్రియకు సహాయపడుతుంది. ముఖ్యంగా పెక్టిన్, ఇది ప్రేగు కదలికలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది మరియు ఉదయాన్నే తింటే శరీరం దీని పోషకాలను బాగా గ్రహించగలుగుతుంది.

# గ్యాంగ్‌లీడర్ కాంబో రిపీట్..



**నానితో సుజిత్ క్రేజీ ప్లాన్..!**

నాని టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం గ్యాంగ్ లీడర్. ఈ మూవీలో ప్రియాంకా అరుళ్‌మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. ఈ కోలీవుడ్ భామ గ్యాంగ్ లీడర్‌తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ టాక్ తెచ్చుకోగా.. ప్రియాంకా అరుళ్‌మోహన్‌కు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. కాగా ఇప్పుడీ క్రేజీ కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందా..? అంటే అవుననే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. నాని, ప్రియాంకా అరుళ్ మోహన్ మరోసారి కలిసి నటించబోతున్నారన్న వార్త ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఓజీ డైరెక్టర్ సుజిత్ డైరెక్షన్‌లో నాని హీరోగా సినిమా వస్తుందని తెలిసిందే. ఈ ప్రాజెక్టులో నాని, ప్రియాంకా అరుళ్ మోహన్ రెండోసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారని ఓ క్రేజీ గాసిప్ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇప్పటికే ప్రియాంకా అరుళ్ మోహన్ తో డిస్కషన్స్ పూర్తయ్యాయని.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని నెట్టింట చర్చ నడుస్తోంది. నాని–సుజిత్ సినిమా ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన విషయం తెలిసిందే. నానితో చేయబోయే ఈ చిత్రం ఓజీని బీట్ చేసే విధంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నాడట సుజిత్. నానిని ఇదివరకెన్నడూ చూడని విధంగా నయా అవతార్‌లో చూపించాలాని సుజిత్ గట్టిగా ఫిక్సయినట్టు ఇన్‌సైడ్ టాక్. మరి అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే నాని–ప్రియాంకా అరుళ్ మోహన్ త్వరలోనే మళ్లీ సందడి చేయనుందన్నమాట. ప్రస్తుతానికి పుకారుగానే ఉన్నా ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మేకర్స్. నాని ప్రస్తుతం దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే.

# గుకేశ్ కింగ్ పావును జనంలోకి విసిరేసిన నకమురా



టెక్సాస్: అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన చెస్ టోర్నమెంట్‌లో ఓ విభిన్న ఘటన చోటుచేసుకున్నది. అమెరికా టీమ్ ప్లేయర్ హికారు నకమురా మ్యాచ్ గెలిచిన తర్వాత చెస్ వరల్డ్ చాంపియన్ డి గుకేశ్‌కు చెందిన కింగ్ పావును తీసుకుని జనంలోకి విసిరేశాడు. ఈ ఘటన పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. గుకేశ్‌కు చెక్ పెట్టిన తర్వాత నకమురా ఆ ఆనందంలో ప్రత్యర్థి కింగ్ పావును తీసుకుని ప్రేక్షకుల్లోకి విసిరేశాడు. రష్యా గ్రాండ్‌మాస్టర్ వ్లాదిమిర్ క్రామ్నిక్ ఈ ఘటనను సోషల్ మీడియాలో ఖండించారు. అయితే మ్యాచ్ ముగిశాక కింగ్ పావును జనంలోకి విసిరేయాలని టోర్నీ నిర్వాహకులు ప్లాన్ చేసినట్లు తెలిసింది. కేవలం ఎంటర్‌టైన్మెంట్ కోసమే ఆ స్టంట్ చేసినట్లు చెబుతున్నారు. షో చేయడానికి అలా కింగ్ పావును విసిరేశామని, దీంట్లో అమర్యాదగా ప్రవర్తించినట్లు ఏమీ లేదని చెస్ నిపుణుడు లెవీ రోజ్మాన్ తెలిపారు. నకమురా కూడా తన యూట్యూబ్ ఛానల్‌లోఈ ఘటనపై స్పందించారు. చాన్నాళ్లుగా చెస్ ఆడుతున్నామని, సెలబ్రేషన్స్ దీనిలో భాగమే అని, చదరంగం ఆడడం అంటే అదో ఒంటరి జాబ్ లాంటిందని, భారతీయ ఆటగాళ్లు కూడా ఎంజాయ్ చేశారని నకమురా తెలిపారు.

# బాలీవుడ్ లో మరో బంపర్ ఆఫర్ కొట్టేసిన శ్రీలీల



టాలీవుడ్‌లో తన అందం, అభినయంతో పాటు చలాకీతనంతో యువతను ఆకట్టుకుంటున్న శ్రీలీల, ఇప్పుడు బాలీవుడ్ వైపు తన అడుగులు వేగవంతం చేస్తోంది. ఇప్పటికే ఒక హిందీ సినిమాలో నటిస్తున్న శ్రీలీల... ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం దక్కించుకున్నట్లు గట్టిగా ప్రచారం జరుగుతోంది. వివరాల్లోకి వెళ్తే, ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మిస్తున్న 'దోస్తానా 2' సినిమాలో శ్రీలీలను హీరోయిన్‌గా దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో నేషనల్ అవార్డు గ్రహీత విక్రాంత్ మాస్సే హీరోగా నటిస్తున్నారు. వాస్తవానికి, ఈ పాత్ర కోసం ముందుగా జాన్వీ కపూర్‌ను ఎంపిక చేసినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. దీంతో ఆ అద్భుత అవకాశం శ్రీలీలను వరించినట్టు బాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం దీనిపై నిర్మాత కరణ్ జోహార్ తుది చర్చలు జరుపుతున్నారని, త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే శ్రీలీల, బాలీవుడ్ యంగ్ స్టార్ కార్తిక్ ఆర్యన్ సరసన ఒక సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా సెట్స్‌పై ఉండగానే ఇప్పుడు రెండో అవకాశం కూడా ఆమె తలుపు తట్టడంతో, బాలీవుడ్‌లో శ్రీలీల కెరీర్ దూసుకుపోవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకదాని తర్వాత ఒకటిగా రెండు పెద్ద ప్రాజెక్టులలో అవకాశాలు రావడంతో, శ్రీలీల బాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం ఖాయమని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

## ప్రపంచ కప్ 2027కు ముందు బీసీసీఐ


# విరాట్, రోహిత్‌లకు అల్టిమేటం




భారత క్రికెట్‌లో పెద్ద మార్పుల పర్వం నడుస్తోంది. మొదట కెప్టెన్సీ బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు అప్పగించబడ్డాయి. ఇప్పుడు బీసీసీఐ జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల విషయంలో కఠిన వైఖరిని అవలంబించింది. ఈ ఇద్దరు దిగ్గజాలు భవిష్యత్తులో కూడా దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, ప్రపంచ కప్ 2027 ఎంపికలో వారిని చేర్చబోమని బోర్డు స్పష్టం చేసింది. భారత క్రికెట్‌లో ప్రస్తుతం చాలా మార్పులు కొనసాగుతున్నాయి. కెప్టెన్సీ బాధ్యతలను యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించిన తర్వాత, ఇప్పుడు బీసీసీఐ జట్టులోని ఇద్దరు అత్యంత సీనియర్ ఆటగాళ్లు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల విషయంలో కఠిన వైఖరిని అవలంబించింది. ఈ ఇద్దరు దిగ్గజాలు భవిష్యత్తులో కూడా దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, ప్రపంచ కప్ 2027 జట్టు ఎంపికలో వారిని చేర్చబోమని బోర్డు స్పష్టం చేసింది. ఈ వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. మెయిన్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న జరిగిన మీడియాతో మాట్లాడుతూ.. భవిష్యత్తులో సెలక్షన్ ప్రాసెస్ పూర్తిగా ప్రదర్శన ఆధారితంగా ఉంటుందని స్పష్టం చేశారు. "ప్రతి ఆటగాడికీ ఒకే రూల్ వర్తిస్తుంది. ఆటగాళ్లు అంతర్జాతీయ విధుల్లో లేనప్పుడు వారు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలి" అని అగార్కర్ గట్టిగా చెప్పారు. కేవలం పేరు, లేదా ఎక్స్?పీరియన్స్ మాత్రమే కాకుండా, మైదానంలో ఇటీవల చేసిన ప్రదర్శన మాత్రమే ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుందని అగార్కర్ తెలిపారు. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు జాతీయ జట్టులోకి ఎంపిక కావడానికి ముఖ్యమైన ప్రాతిపదిక అవుతాయని ఆయన నొక్కి చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్‌లు తరచుగా విశ్రాంతి పేరుతో కొన్ని అంతర్జాతీయ సిరీస్‌లకు దూరంగా ఉండేవారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్‌లకు కూడా దూరంగా ఉండేవారు.. కానీ యువ ఆటగాళ్లు తమ స్థానాల కోసం దేశవాళీ టోర్నీల్లో కష్టపడేవారు. అయితే ఇప్పుడు బీసీసీఐ ఈ విధానానికి చెక్ పెట్టింది. ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా సరే, దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని బోరుస్పష్టం చేసింది. ఈ కఠిన వైఖరి భారత జట్టులో క్రమశిక్షణను పెంచడానికి, పోటీ వాతావరణాన్ని సృష్టించడానికి ఉద్దేశించబడింది. ప్రపంచ కప్ 2027 టోర్నమెంట్‌లో ఆడాలంటే విరాట్, రోహిత్‌లు ఇప్పుడు తమ ఆటతో తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఇద్దరు దిగ్గజాలు ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుండి రిటైర్ అయినందున, వారి పూర్తి దృష్టి వన్డే ఫార్మాట్‌పై మాత్రమే ఉంది.

## చివరిరోజు 4 పతకాలు, ప్రపంచ పారా అథ్లెటిక్స్

# మొత్తంగా భారత్ ఖాతాలో 22 మెడల్స్




న్యూఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్పను భారత్ ఘనంగా ముగించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 22 పతకాలు (6 స్వర్ణ, 9 రజత, 7 కాంస్య) సాధించి పదో స్థానంలో నిలిచింది. పోటీలకు చివరి రోజైన ఆదివారం మరో మూడు రజతాలు, కాంస్యం భారత్ ఖాతాలో చేరాయి. సిమ్రన్ శర్మ, ప్రీతి పాల్ చాంపియన్‌షిప్సలో రెండో పతకాన్ని సొంతం చేసుకొన్నారు. మహిళల 200 మీటర్ల టీ12 ఫైనల్లో సిమ్రన్ 24.46 సెకన్ల టైమింగ్‌తో రజతం సాధించింది. ఇప్పటికే 100 మీ. టీ12 కేటగిరీలో సిమ్రన్ స్వర్ణం నెగ్గిన సంగతి తెలిసిందే. ఇక, మహిళల 100 మీటర్ల టీ35 ఫైనల్లో 14.33 సెకన్లలో రేస్ పూర్తి చేసిన ప్రీతి రజతం దక్కించుకొంది. ఇదివరకే 200 మీ. టీ35 రేస్‌లో పాల్ కాంస్యం సాధించింది.పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41 కేటగిరీలో 45.46 మీటర్ల దూరం విసిరిన నవ్‌దీప్ రెండో స్థానంతో రజతం అందుకొన్నాడు. పురుషుల 200 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ 23.60 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం సాధించాడు. బ్రెజిల్ 44 (15 స్వర్ణ, 20 రజత, 9 కాంస్య) పతకాలతో టాప్‌లో నిలవగా.. చైనా 52 (13–22–17), ఇరాన్ 16 (9–2–5) మెడల్స్‌తో రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com